# వస్తాదు వీరన్న

రచన:
శ్రీ ఆమంచర్ల మల్లికార్జునరావు

మద్రాసు మార్వాడి కొట్లో వజ్రాలు అమ్ముతున్న ఒక తన్ని క్రయిం బ్రాంచి ఇన్‌స్పెక్టర్ నాయర్ అరెస్టు చేశాడు. విలువగల వజ్రాలను అతి తక్కువ ధరకు అమ్మజూపాడు ఆ వ్యక్తి. ఎంత బెదిరించినా, అదిరించినా, ఆ వ్యక్తి అవి దొంగతనంగా తెచ్చినవిగాదని, అంటాడుగాని అవి ఎక్కడినుంచి తెచ్చింది చెప్పడు.

గడిచిన రెండు మాసాలనుంచి వజ్రాలు, రత్నాలు విరివిగా దొంగతనంగా కస్టమునుంచి తప్పించుకొని రావడం మార్కెటులో అమ్మబడుతుండడం జరుగుతున్నది. దొంగ వ్యాపారాన్ని అది కట్టలేక పోతున్నారు పోలీసులు. అవి ఎక్కడినుంచి, ఏలా, బంది ద్వారా వస్తున్నాయో యిదమిద్ధంగా తెలియవు. ఆ వ్యక్తిని పట్టడం సాధ్యంగాకుండా పుంది.

దొంగతనంగా మార్కెటులోకి వచ్చే వజ్రాలని, రత్నాలవి ఆరాతియ్యమని నియోగించింది ప్రభుత్వం.

నాయుడికి తనకు ఆ బరువు ఎత్తబడిందని విన్నప్పుడు నిలువునా గుడ్లు మిటకరించి - మొహం తెల్లవేశాడు,

క్షణం కూడా ఆలస్యం చేయకుండా పరుగెత్తాడు తారకం వద్దకు.

"నీ పని బాగుంది తారకం! వచ్చిన కేసులు చూచుకొని నాలుగు డబ్బులు సంపాదిస్తావు! ఈ వజ్రాల కేసు - నా ప్రాణం తీయడానికి వచ్చింది! ఈ సారి యిది చేసిపెట్టు!" అన్నాడు సర్కిల్ నాయుడు.

"చచ్చినా నా కడుపున ఎందుకులు! ఏ వజ్రాల వర్తకుడి యింట్లోనో పుట్టు! అసలు విషయం తేల్చు."

"సి. ఐ. డి. ఇనస్పెక్టర్ నాయర్ రత్నం క్సేసు పట్టుకొన్నాడు. అవి కస్టమ్సునుంచి తప్పించుకొని వచ్చిన వటి. అరా తీయ్యమంటున్నారు. ఎలా చచ్చేది, ఇంట్లో చూడబోతే మా ఆవిడకు సుస్తి. డ్యూటి చూడబోతే చాల పెద్దది!" అన్నాడు నాయుడు.

"సరే! ఈ సారికి నాకు వద్దు చూస్తాను!" అన్నాడు నాయుడితో తారకం.

నాయర్ పట్టుకొన్న వ్యక్తి చూచాడు తారకం. కండలు తిరిగి, వజ్ర శరీరుడిలాగా వున్నాడు. మంచి యవ్వనంలో వున్నాడు చక్కటి శరీర సౌష్టంలో వున్న అతను వస్తాదును మరిపించే లావున్నాడు.

ఎంత అడిగిన సమాదానం రాలేదు.

*　*　*

తారకం యింటికి ప్రొద్దుటే వచ్చిన అరవింద్‌కు తన పేర వున్న ఉత్తరాల్ని చూచాడు.

"అవసరమైన పనిమీద బొంబాయి వెళుతున్నాను! రాత్రి 9-30 గంటల ప్రాంతంలో ఫోన్‌కొరకు వేచి చూస్తూ వుండు!" అని వుంది.

*　*　*

హోటులు 'సునంద'లో దిగిన తారకనికి ఆ రోజు విదేశాలనుంచి తిరిగి వచ్చిన గూర్చి తీవ్రంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు, విదేశాలనుండి తిరిగి వచ్చిన వారిలో ఒక డజన్ మంది యువకులయిన వస్తాదులు వున్నారు. వారి నాయకుడు వస్తాదు వీరన్న గదాధరుడై. విమానాశ్రయంలోనే పత్రికా విలేఖరులతోపాటు మాట్లాడి అనువగు ఫోజ్, అ గదతోనే యిచ్చాడు. వాళ్ళను చూచిన తారకంకు తళుక్కుమని ఏదో స్ఫురించింది.

బొంబాయి ఫారెన్ అఫేర్స్ కార్యాలయంలో విచారిస్తే వస్తాదులు గడిచిన రెండు మాసాలలో 10 సార్లు విదేశ యాత్ర చేసారని, ప్రపంచ విఖ్యాతిని ఆర్జించడానికి, భారత దేశ కీర్తి యినుమడించడానికి పాటుపడుతున్నట్లు తెలియ వచ్చింది.

*　*　*

వస్తాదు వీరన్న భారత దేశానికి తిరిగి వచ్చిన వారానికే తిరిగి విదేశానికి బయలు దేరాడు, బొంబాయి శాంతక్రుజో విమానాశ్రయంలో ఆంస్టర్‌డాంకు బయలు దేరాదు బృందం. వారితోపాటు అతని అనుచరలుగాక చక్‌పార్సీ దంపతులు, ఆంగ్లో యిండియన్ లేడి పూర్తిగా గడ్డంతో వున్న ముసల్లాన్ వున్నారు. ఆంస్టర్...

దిగిన వీరన్నగారికి ఘన స్వాగతంతోపాటు - అఖండ సన్మానం జరిగింది.

పోటీలో జరిగి అన్నిటిలో విజయం పొందాడు అతను! అతను అజేయు డన్నారు అందరూ.

విజయ భేరితో హోటలుకు తిరిగి వచ్చాడు వీరన్న. సర్వకాల సర్వ అవస్థలందు ఆ గదను వీడని మాన వుడ్ని చూచిన ఆంగ్లో ఇండియన్ వనిత. 'అబ్బా! ఆ గదతో బాగుగా నున్నాడు!'' అంది పెద్దగా. చురచుర చూశాడు వీరన్న ఆమె వైపు. చరచరమని గదతోపాటు శిష్య బృందాన్ని అచ్చోటనుండి వెడలి పోయాడు.

ఆంగ్లో ఇండియన్ లేడి మరి పది నిమిషాల తర్వాత ఏదో టెలిగ్రాం యిచ్చింది పోస్టాఫీసులో.

23 బుధవారంనాడు బొంబాయి విమానాశ్రయంలో దిగిన వీరన్నగారికి అఖండ స్వాగతం ఏర్పాటు చేయ బడింది. విమానాశ్రయంలో ఏ పుర ప్రముఖునికి ఏ విదేశ ప్రముఖని ఇవ్వనట్ట సన్మానం ఏర్పాటు చేయబడింది. దిక్కులు పిక్కటిల్లేని నాదాలు వినిపించాయి.

గదాధరుడై దిగ్వి ప్రసాద్ వీరన్నగారికి పుష్పమా లాంకృతుని చేసి మైకు ముందుకు ఆహ్వానించారు మాట్లాడ మని.

ఆహ్వానాన్ని అంగీకరించి వీరన్న చేతిలోని గదను పక్కనున్న శిష్యునికి అందించే లోగానే - మరొక వ్యక్తిచే జాబితా తీసుకొన్నాడు ఆ గదను. శిష్యుడే ఆ గదను తీసుకొన్నాడనే తలంపుతో వున్న వీరన్నగారు అది అంత పట్టించు కోలేదు.

తిరిగి వచ్చిన వస్తాదు వీరన్నగారికి తన గద మాయం కావడం జరిగింది. అతను జీవకళే కోల్పోయాడు, నిర్జీవిలా నిలబడ్డాడు. పట్టిచేతిక శరీరాన్ని చేరవేశాడు హోటలుకు.

* * *

''వీరన్నగారంటే మీరేనా! మీ గదను పట్టుకొన్నారు మా ఆఫీసుకు రండి! చూచి గుర్తు పట్టుకోవడానికి! అని చెప్పాడు కమిషనర్ ఆఫ్ పోలీస్. ఆ పిలుపుతో సగం ప్రాణం లేచి వచ్చింది. అతనికి కమీషనర్ ఆఫీస్‌లో గదిలో ఆంగ్లో ఇండియన్ వనిత వద్ద గద చిన్న చిన్న ముక్కలుగా చేయబడి వుండడం కనిపించింది. ''ఇదేనా మీ గద! కాని ముక్కలుగా విరిగిపోయి వుంది. మరొ కటి చేయించి యిస్తుందట - ఆమె! చెప్పుకుంటారా?'' అన్నాడు కమిషనర్. వంచిన మొహం ఎత్తలేదు వీరన్నగారు.

'' నాదే! ఆ గద! అన్నాడు అసందర్భంగా!'' ''మిమ్మల్ని రిమాండులో వుంచుతున్నాను! కదలండి! దొంగతనంగా వజ్రాలను చేరవేయండి! న్యాయానికి విరుద్ధం!'' అన్నాడు కమిషనర్.

ఆంగ్లో ఇండియన్ లేడికి షేక్ హాండ్ యిచ్చి మీరు చేసిన పరిశోధన అద్వితీయం. రేపే అతన్ని మద్రాసు పంపుతాను! మరింకా వెళ్ళండి'' అన్నాడు.

* * *

నాయుడితో చెపుతూ తారకం! ''వస్తాదు వీరన్న రెండు నెలలో 12 సార్లు విదేశాలకు వెళ్ళి వస్తాడని విన డంతో కొంత విచిత్రం అనిపించింది. ఎంత ఎక్కువ ఖ్యాతి కల్లవాడైనా అతను అన్ని సార్లు వెళ్ళడం అనుమా నానికి దారి తీసింది. మనకు చిక్కిన అతను వస్తాదు కావడం - ఈ వస్తాదుని అనుమానించడానికి దారి తీసింది.

వస్తాదుగారు విదేశాలకు అతి తక్కువ వ్యవధిలో వెళ్ళడం తిరిగి రావడం ఆశ్చర్యం కలిగించింది.

అందులో అతను పగలనక రాత్రనక ఈ ప్రదేశం అని, ఆ ప్రదేశం అనిగాని విచక్షలేక గదను చేతపట్టి వుండడం చాలా అనుమానం కలిగింది అంతేకాదు: క్రింద సాట అతను తిరిగి వచ్చినపుడు తెచ్చిన గద - ఈ సారి తీసుకొని వెళ్ళిన గదా - వేరుగా వుండ డం మరీ అనుమానానికి దారి తీసింది.

ప్రభకి పొందిన అతన్ని కస్టమ్సు వుద్యోగాలు పట్టు కోరు గాబట్టి అతను అలా తప్పుకొని రాగలిగాడు.

మీకు నే నిచ్చిన టెలిగ్రాం ప్రకారం మీరు ఘనమైన స్వాగతి ఏర్పాటు చేశారు! అనుకొన్న ప్రకారం గదను చేతిలోనికి తీసుకొన్నం తరువాత జరిగింది నాకు తెలిసిం దేగా!

''సరే! నాకు ఆ గదలో ఇమిడివున్నయని ఆ వజ్రాలు అందులోనే వుంటాయని ఏలా తెలుసు?''

'' అందులో ఒక చిత్రం ఉంది. గద పిడి బరువు. కింది బుర్ర బరువు ఒకటేగా వుంది, నిజంగా అది గనుక సక్రమంగా వుండాలంటే కింది బుర్ర బరువుగా వుండి పిడి తక్కువగా వుండాలి. గదను తులాభారంగా వ్రేలాడ వేస్తే రెండు సమానంగా వున్నాయి. ఎక్కడైనా అలా వుంటుందా అనేదే ప్రశ్న?'' అందుకనే ముక్కలుగా చేసి చూస్తా చక్కని రత్నాలు! వజ్రాలు! మిల మిల మెరసాయి! ధగధగ మని ప్రకాశించాయి. అని ముగించాడు తారకం.